

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



## నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం 6 జూన్ 2025 5 పేజీలు


### సమస్యల పరిష్కార వేదికలుగా
# రెవెన్యూ సదస్సులు
### - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

రెవెన్యూ సంబంధిత భూ సమస్యల పరిష్కారానికి భూభారతి రెవెన్యూ సదస్సులు వేదికలుగా నిలువాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. రుద్రూర్ మండలం రాణంపల్లి, సాలూర మండల కేంద్రంలో గురు వారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులను కలెక్టర్ సందర్శించారు. అర్జీదారుల సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, వాటిని ఆన్లైన్ లో నమోదు చేస్తున్నారా? అని అధికారులను ఆరా తీశారు. వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. స్వీకరించిన దరఖాస్తులకు రసీదులు అందించాలని, సంబంధిత రిజిస్టర్లలో వివరాలు రాయాలని ఆదేశించారు. దరఖాస్తుల స్వీకరణ, హెల్ప్‌డెస్క్‌లను, రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. సమస్యల వారీగా అర్జీలను విభజిస్తూ, పక్కాగా రికార్డులను పొందుపర్చాలని అన్నారు. తహసీల్దార్ (మిగతా 2లో)



### మిల్లర్లు సిఎమ్ఆర్ డెలివరీ
# త్వరితగతిన పూర్తి చేయాలి
### - అధికారులు ప్రణాళికలు తయారు చేసుకోవాలి ?లేనిచో కఠిన చర్యలు
### -జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలోని రైస్ మిల్లర్లు సిఎంఆర్ డెలివరీలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆదేశించారు. మిల్లర్లు సిఎమ్ఆర్. డెలివరిని త్వరితగతిన పూర్తి చేయాలని అలాగే బ్యాంక్ గ్యారెంటిలు సమర్పించాలని ఆదేశించారు. ఐడిఒసి కార్యాలయపు కాన్ఫరెన్స్ హాలులో రైస్ మిల్లర్ల, పౌరసరఫరాల అదికారులతో సిఎమ్ఆర్ డెలివరి గురించి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిల్లర్లు సిఎమ్ఆర్ డెలివరీ త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రభుత్వం రబీ 2023-24 27 జూలై 2025 వ తేదీ వరకు గడువు ఇచ్చిందని పెండింగ్ సిఎమ్ఆర్ డెలివరి పూర్తి చేయాలని అన్నారు. ప్రతి రోజు క్రమం తప్పకుండా మిల్లింగ్ జరగాలని, నిర్ణీత సమయానికి సిఎమ్ఆర్ డెలివరి పూర్తి చేయాలని రైస్ మిల్లర్లను ఆదేశించారు. సిఎమ్ఆర్. డెలివరి చేయని మిల్లులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుం దని 100 శాతం సిఎమ్ఆర్. డెలివరి చేయాలని మిల్లులకు అలాగే 100% సి.ఎం.ఆర్. పూర్తి చేసేల అధికారులు ప్రణాళిక తయారు చేయాలనీ గడువులోగా సి.ఎం.ఆర్. అందించాలని బ్యాంక్ గ్యారెంటిలు వారం లోగ జిల్లా కార్యాలయంలో సమర్పించా లని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, జిల్లా పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, డి సి ఎస్.ఓ మల్లిఖార్జున బాబు, లీడ్ బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్, జిల్లా రైస్ మిల్లర్ కార్యవర్గం, జిల్లాలోని బాయిల్డ్, రా రైస్ మిల్లుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.




# బాలుని కిడ్నాప్ కథ సుఖాంతం
### - చేధించిన పోలీసులు - అభినంధించిన ఎస్పీ రాజేష్ చంద్ర

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి పట్టణంలో బుధవారం రోజున జరిగిన బాలుడి కిడ్నాప్ కథ సుఖాంతం అయింది. కామారెడ్డి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... (మిగతా 2లో)



# ఘనంగా భక్త మార్కండేయ విగ్రహ ప్రతిష్టాపన
### - పద్మశాలీల అభివృద్ధికి కృషి చేస్తా
### - ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ 2లో

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




### రైతులు భూభారతి
# రెవెన్యూ సదస్సును ఉపయోగించుకోవాలి




### - ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోవాలి
### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

భూ భారతి రెవెన్యూ సదస్సులను గురువారం సధశివనగర్ మండలంలోని యాచారం గ్రామంలో (మిగతా 2లో)


## విలేకరులు కావలెను
జిల్లా వ్యాప్తంగా ఈ క్రింది ఏరియా వారీగా విలేఖరులు కావలెను

**కామారెడ్డి జిల్లా**

◆బిచ్కుంద ◆జుక్కల్ ◆మద్నూర్ ◆వర్ని ◆పిట్లం ◆కోటగిరి
◆నసురుల్లాబాద్, ◆రుద్రూర్ ◆మాచారెడ్డి ◆కామారెడ్డి రూరల్,
◆దోమకొండ ◆సదాశివ నగర్ ◆తాడ్వాయి

**అర్హతలు:** 1. జర్నలిజంపై ఆసక్తి,
2. సమకాలిన పరిస్థితులపై అవగాహన, 3. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత

సూర్య
ఆసక్తి గలవారు సంప్రదించగలరు
సెల్: 630 3440 671,98499 24826

# ప్లాస్టిక్ నివారించండి.. మొక్కలు నాటండి

**సూర్య -బాన్సువాడ**

ప్లాస్టిక్ తో కలిగే అనర్థాలు గురించి, మొక్కలు పెంచడం వలనకలిగే లాభాలగురించి ప్రజలకు అవగాహన కల్పించారు. నసురుల్లాబాద్ మండలంలోని సంగం గ్రామంలో మేరాయువ భారత్, సేవా సంఘం ఫ్రెండ్స్ యూత్, సంగంగ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా ఎస్సీ, ఎస్టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సునీల్ రాథోడ్ ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలు, మొక్కలు పెంచడం వల్ల కలిగేలాభాలను పర్యావరణ పరిరక్షణకై చేపట్టాల్సిన ప్రణాళికపై ప్రజలకు విపులంగా వివరించారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఈ ఒక్కరోజే కాకుండా పర్యావరణ పరిరక్షణపైప్రతి ఒక్కరుబాధ్యతాయుతంగా



నిత్యంమొక్కలునాటాలన్నారు. భవిష్యత్తుతరాలకు ఈ భూగోళాన్ని అందమైన పచ్చని ప్రకృతిని అందించాలంటే ప్రతి ఒక్కరుఖచ్చితంగా మొక్కలను నాటాలని, అదేవిధంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించినప్పుడే అదిమనకుసాధ్యం అవుతుందన్నారు. ప్లాస్టిక్ వినియోగంపైమనలో మార్పు రాకపోతే అతిత్వరలో ఈ భూగోళాన్ని ప్లాస్టిక్ అనేసునామీ మిగేస్తుందన్నారు. .ఉదయం లేచిన దగ్గరి నుంచి రాత్రి నిద్రపోయేంతవరకు ప్లాస్టిక్ వినియోగంలేకుండాఉండలేకపోతున్నామని, ప్లాస్టిక్ వినియోగంపై ప్రభుత్వం కఠినచర్యలు తీసుకోవాలన్నారు.కాలుష్యంఅనేమరోభూతం కూడా మనంపీల్చేస్వచ్ఛమైన ఆక్సిజన్ను నాశనం చేస్తుందన్నారు. అతి త్వరలోఆక్సిజన్ సిలెండర్లతో మనంతిరిగే రోజులు కూడా దగ్గరలో నేఉన్నాయని, ఆ పరిస్థితిరాకూడదుఅంటే ప్రతి ఒక్కరు కచ్చితంగాకనీసంఒక మొక్క నైనానాటాలి అన్నారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అనిల్, సేవాసంఘ్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు మహేందర్,లాల్ సింగ్ గ్రామప్రజలుమోహన్ ,రానా, బాబు ఉపాధి హామీ ఫిల్డ్ అసిస్టెంట్ ప్రకాష్ తదితరులుపాల్గొన్నారు.

# మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలి

**-మత్స్యకారులకు వృత్తి నైపుణ్యత పరీక్షలు -జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి**

**సూర్య,లింగంపేట్**

మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలని జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి అన్నారు. గురువారం లింగంపేట్ మండలంలోని పోతాయపల్లి గ్రామంలో మత్స్యకారులకు వృత్తి నైపుణ్యత పరీక్ష నిర్వహించారు.ఇట్టి కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు శ్రీ గాదం సత్యనారాయణ ఆధ్వర్యంలో వృత్తి నైపుణ్యత పరీక్షలు నిర్వహించారు. ఉదయము 8.00 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు 56 మందికి ఈత కొట్టడం,వల విసరడం,పాండ్రి వల లాగడంలో వృత్తి నైపుణ్యత పరీక్షలు నిర్వహి ంచారు.ఈ సందర్భంగా జిల్లా మత్స్యశాఖ అధికారి మాట్లాడుతూ మత్స్యకారులు 18 సంవత్సరాల నిండిన



ప్రతి ఒక్కరికి ప్రధానమంత్రి మత్స్య సంపద యువజన పథకం పథకాన్ని సద్విని చేసుకోవాలని అన్నారు. ఈ పథకం కింద ప్రతి ఒక్కరికి మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేపల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.ప్రతి మత్స్యకారునికి ప్రమాద భీమ ఐదు లక్షల రూపాయల సౌకర్యాన్ని కల్పించడం జరిగిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం మత్స్య శాఖ అభివృద్ధి కోసం మరిన్ని నిధులు కేటాయిస్తుందని పేర్కొన్నారు. ప్రతి మత్స్యకారుడు సంఘంలోని సభ్యులు కలిసికట్టుగా ఉండాలన్నారు.ప్రతి సంవత్సరం సంఘం ఆడిట్ సహకార శాఖ నుండి చేయించు కోవాలని సూచించారు.ఈ కార్యక్రమములో తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు బట్టు విట్టల్, సహకార శాఖ సీనియర్ ఇన్స్పెక్టర్ రాధిక,జిల్లా మత్స్య శాఖ ఫీల్డ్ ఆఫీసర్ సురేష్, శ్వేత,అక్తర్ మొయినుద్దీన్,ఫీల్డ్ మెన్ లింగం పేట్ మండలం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు బెస్త సాయిలు, తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు దాసరి సాయి కుమార్,పోతాయపల్లి అధ్యక్షులు సందా బాలయ్య,మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలోయూనిఫామ్స్ విక్రయించకూడదు

**-విద్యార్థి సంఘాలు డిమాండ్**

**సూర్య -బాన్సువాడరూరల్**



ప్రైవేట్ పాఠశాలల్లో నిబంధనలకు విరుద్ధంగాయూని ఫామ్స్, పాఠ్యపుస్తకాలువిక్రయించ కూడదని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు గురువారం బాన్సువాడ మండలవిద్యాశాఖ కార్యాలయంలో వినతి పత్రంఅందజేశారు.ఈ సందర్భంగా పిడిఎస్(S) జిల్లా అధ్యక్షులు ఎన్.బాల్ రాజ్, టిఎస్ఎస్ జిల్లా అధ్యక్షులుమావురం శ్రీకాంత్, జి వివిఎస్ జిల్లా అధ్యక్షులు సభవత్ వినోద్ లుమాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో ప్రతి సంవత్సరం జూన్ మాసంలో విద్యా సంవత్సరం ప్రారంభంలోనే పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్,యూనిఫారమ్స్,బూట్లు అధిక ధరలు,అధిక లాభాల కోసం, పాఠశాలలయాజ్యమాన్యాలు అమ్ముకుంటున్నారని ఆరోపించారు.దీనివల్ల పేద,మధ్యతరగతి విద్యార్థుల తల్లి తండ్రులు పలుఇబ్బందులు పడుతున్నారన్నారుపిల్లల చదువులకోసం అప్పులు తెచ్చి పాఠశాలలోచేర్పిస్తే, స్కూల్ ఫీజులకే ఇబ్బంది పడుతున్న తరుణంలో పాఠ్యపుస్తకాలు యూనిఫారమ్స్ అమ్మకాలతో మరోభారం వారిపై వేస్తున్నారని చేస్తున్నారని మండిపడ్డారు. ప్రైవేట్ విద్య సంస్థల్లో పాఠ్య పుస్తకాలు, యూనిఫారమ్స్, బూట్లు, విక్రయించకుండా విద్యాధికారులు ప్రతి విద్య సంస్థల్లో నిఘా పెట్టి చర్యలు తీసుకోవాలన్నారు.లేని పక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రైవేట్ విద్య సంస్థలపై పెద్ద ఎత్తున ఆందోళనల కార్యక్రమాలు చేపడతామన్నారు.

## కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో అన్ని రంగాల్లో అభివృద్ధి

**- రాష్ట్ర బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు గీతామూర్తి**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



11సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఈ రోజు బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు అధ్యక్షతన 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం – సంకల్ప సహకారం. కార్యక్రమంలో భాగంగా జిల్లా కార్యశాల నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన కిసాన్ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు గీతా మూర్తి మాట్లాడుతూ దేశం నరేంద్ర మోడీ ప్రధాని పదవి చేపట్టిన నాటి నుండి అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడుస్తు oదని అన్నారు. ఈ 11 సంవత్సరాలలో భారత్ 3 వ ఆర్థిక శక్తిగా అభివృద్ధి చెందిందని అన్నారు. డిఫెన్స్ విభాగంలో అత్యంత పటిష్టంగా మారిందని ఆపరేషన్ సింధూర్ దీనికి ఉదాహరణ అని అన్నారు. దౌత్య పరంగా ఇప్పుడు భారత అన్ని దేశాలతో సత్సంబంధాలు కలిగి ఉండటమే కాకుండా బలమైన మిత్ర పక్షంగా ఎదిగిందని అన్నారు. ఇంటా బయట అందరి మన్ననలు పొంది భారత్ ను విశ్వగురువుగా తీర్చిదిద్దే ప్రయత్నం లో నరేంద్ర మోదీ అహర్నిశలు శ్రమిస్తున్నారని అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోదీ గారు ప్రవేశ పెట్టిన ప్రతి పథకాన్ని బూత్ స్థాయిలో అందరికీ వివరించే విధంగా రాష్ట్ర శాఖ కార్యక్రమాల రూపకల్పన చేసిందని వాటిని గ్రామ స్థాయిలో నిర్వహించాలని అన్నారు.

## శనివారం సాటపూర్ పశువుల సంత రద్దు

**సూర్య రెంజల్**

మండలంలోని సాటపూర్ పశువుల సంత శనివారం రద్దు చేయడం జరుగుతుందని ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. బక్రీద్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని సంతలో విక్రయించే, పశువుల కొనుగోలును రద్దు చేయడం జరిగిందని వ్యాపారస్తులకు సూచించడం జరిగిందన్నారు. మహారాష్ట్ర ఇతర ప్రాంతాల నుండి గోవులను రవాణా చేయవద్దని, గోవధ చట్టాన్ని ఉల్లంఘించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా సిపి, ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు సంతను శనివారం రద్దు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

## రెండవ రోజు విగ్రహాలకు జల,పుష్ప, ఫలా దివాసాలు

**సూర్య రెంజల్**



మండలంలోని సాటాపూర్ లో నూతనంగా చేపడుతున్నటువంటి శ్రీ సీతారామ చంద్ర స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాన్ని రెండవ రోజు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గురువారం రోజున ఉదయం నుండి గౌరీ పూజతో మొదలుకొని, విగ్రహాలకు జల, పుష్ప,ఫల,ధాన్య, వాస్తు పూజ ఇతర కార్యక్రమాలతో వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య, యజ్ఞ- హోమాలతో కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తుల సౌకర్యం మేరకు అన్న ప్రసాద కార్యక్రమాన్ని చేపట్టారు. శుక్రవారం రోజు విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని ఇట్టి కార్యక్రమానికి ప్రముఖులు, స్వామీజీలు తదితరులు పాల్గొంటారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాకులు నితిన్, చంద్ర, అంజయ్య, భక్తులు, మహిళలు, యువతీ, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కలెక్టరేట్ సబ్ స్టేషన్ నందు విద్యుత్ సమస్యలపై అవగాహన సదస్సు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




కామారెడ్డి జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం పక్కన గల సబ్ స్టేషన్ నందు శుక్రవారం రోజున చైర్ పర్సన్ సిజిఆర్ఫ్–2, నిజాంబాద్ వారి ఆధ్వర్యంలో విద్యుత్ సమస్యలపై కలెక్టరేట్ సబ్ స్టేషన్ నందు లోకల్ సదస్సు నిర్వహించడం జరుగుతుంది. కావున విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను చైర్ పర్సన్ మరియు ఫోరం మెంబర్స్ కు విన్నవించుకునేందుకు వినతిపత్రం స్వీకరించబడును. ఈ కార్యక్రమం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1.00 PM మధ్యాహ్నం వరకు నిర్వహించబడును కావున వినియోగదారులు ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోగలరు. శ్రీ కళ్యాణ్ చక్రవర్తి డివిజనల్ ఇంజనీర్ కామారెడ్డి తెలియజేశారు.

## ఎరువుల డీలర్లు నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటాం

**సీఐ రవీంద్ర నాయక్**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎరువుల డీలర్లు నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఎల్లారెడ్డి సీఐ రవీంద్ర నాయక్, ఎల్లారెడ్డి మండల వ్యవసాయ శాఖ అధికారి నయిముద్దీన్ లు స్పష్టం చేశారు. బుధవారం ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని విత్తన, ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విత్తనాలు, ఎరువులు ,పురుగు మందుల నాణ్యత, విక్రయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. దుకాణాల యజమానులు కచ్చితంగా ఎరువుల లైసెన్స్ కలిగి ఉండాలని, ఎరువులు పీఒఎస్ మిషన్ ద్వారానే విక్రయించాలని తెలిపారు. డీలర్లు ఎప్పటికప్పుడు వ్యవసాయ శాఖకు రిపోర్టులు అందజేయాలని, స్టాక్ రిజిస్టర్లు రోజు వారీ అప్డేట్ చేయాలని ఆదేశించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందజేయాలని..విక్రయాలలో డీలర్లు నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# బడిబాట షురూ...

## -విద్యార్థుల నమోదుపై దృష్టి సారించిన విద్యాశాఖ..



**సూర్య- నవీపేట్: 01**

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం మండలంలో పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని మండల విద్యాశాఖ అధికారి సక్కి అశోక్ గురువారం తెలిపారు. శు క్రవారం నుండి 19వ తేదీ వరకు నిర్వహించాలని రాష్ట్రప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని పేర్కొన్నారు. మొదటిరోజు ప్రజా ప్రతినిధులు, తల్లిదండ్రులతో గ్రామసభ. 7న ఉపాధ్యాయులు ఇంటింటిని సందర్శించి బడి ఈడు పిల్లలను గుర్తించడం. 8,9,10 కరపత్రాలతో ఇంటింట ప్రచారం. అంగన్వాడి కేంద్రాల సందర్శన, బడి మానేసిన పిల్లలను గుర్తించి బడిలో చేర్పించడం ప్రత్యేకావసరాల పిల్లలను భవితకేంద్రాలలో చేర్పించడం. 11న నిర్వహించిన కార్యక్రమాలపై సమీక్ష. 12న అమ్మ ఆదర్శ కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన పనులను ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించడం. పిల్లలకు పాఠ్య, రాత పుస్తకాల పంపిణీ, ఉచిత దుస్తులు అందజేత. 13న సామూహిక అక్షరాభ్యాసం, బాలసభ. 16న తొలిమెట్టు, ఉన్నత కార్యక్రమాల దినోత్సవం. తరగతి గదులలో విషయాల వారీగా అభ్యాసనా, సామర్థ్యాల గోడపత్రుల ప్రదర్శన. పిల్లలు రూపొందించిన చార్టులతో గదుల అలంకరణ, చదవడం, గణిత సంబంధిత వాటిపై క్విజ్ పోటీలు. 17న సమీకృత విద్య, బాలికా విద్యా దినోత్సవం నిర్వహణ, బాలికా వివాహాలు, చిన్నారులపై వేధింపులను అరికట్టేందుకు ప్రతిజ్ఞ. 18న తల్లిదండ్రులు, పోషకులు, గ్రామస్తులు, వార్డు సభ్యులను ఆహ్వానించి తరగతి గదులలో చేపట్టిన డిజిటలీకరణ, సౌకర్యాలు చూపించడం, మొక్కల పెంపకం ప్రాధాన్యాన్ని పిల్లలకు వివరించడం. 19న బడిబాట ముగింపు సందర్భంగా పిల్లలకు క్విజ్ పోటీలు. బడిఈడు పిల్లలు పాఠశాలల్లో చేరేందుకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తు నాణ్యమైన విద్యను అందిస్తుందని అన్నారు. మండలంలో మొత్తం 59 పాఠశాలలు ఉండగా ప్రాథమిక పాఠశాలలో 39, ప్రాథమిక ఉన్నత పాఠశాలలు 9, ఉన్నత పాఠశాలలు 8, ఒక కేజీబీవీ, మోడల్ స్కూల్, సోషల్ వెల్ఫేర్ లో మొత్తం 4 వేల 6 వందల 50 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల పట్ల తల్లిదండ్రులు ఆకర్షితులయ్యేలా, ప్రైవేటు పాఠశాలలపై మోజులు తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ప్రచారానికి శ్రీకారం చుట్టింది. మండల విద్యాశాఖ అధికారి సక్కి అశోక్ మాట్లాడుతూ. గ్రామాల్లోని బాలబాలికలు ప్రభుత్వ పాఠశాలలో చేరేలా చర్యలు తీసుకుంటామని సూచించారు. బడి బయట పిల్లలు ఉండరాదన్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ప్రధానోపాధ్యాయులు చొరవ చూపాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో వసతులు, నాణ్యమైన బోధనను ప్రజలకు వివరించాలని తెలిపారు. పాఠశాలలలో అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఇప్పటికే యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ పాఠశాలలకు చేర్చామని పేర్కొన్నారు.

### ఆర్ టి ఐ రక్షక్ ఇన్చార్జిను సన్మానించిన ప్రభుత్వ సలహాదారు

**సూర్య- బిక్కనూర్**



మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్ ఇటీవల ఆర్ టి ఐ రక్షక్ నియోజకవర్గ ఇన్చార్జిగా నియమితులైన సందర్భంగా గురువారం ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ శ్రీరామ్ వెంకటేష్ ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్యాల సుదర్శన్, పార్టీ పట్టణ అధ్యక్షుడు అందే దయాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ తాటిపాముల లింబాద్రి, పార్టీ సీనియర్ నాయకుడు దుంపల మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు

### విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలి

**సూర్య- బిక్కనూర్**



విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలని మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యుడు కోడూరి సాయ గౌడ్ చెప్పారు. గురువారం గ్రామంలో అండర్ 17 జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలను నిర్వాహకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలను నిర్వహించడం అభినందనీయమని, క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. కాగా టోర్నమెంట్ లో మొత్తం 12 జట్లు పాల్గొంటున్నాయి. ఈ కార్యక్రమంలో క్రీడా నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు

### వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గంగారాం

**సూర్య నిజాంసాగర్**

మండలంలోని గోర్గల్ గేటు వద్ద గల సొసైటీ ఫంక్షన్ హాల్లో గురువారం జరిగిన వివాహ వేడుక కార్యక్రమంలో జుక్కల్ మాజీ ఎమ్మెల్యే సౌదాగర్ గంగారం పాల్గొన్నారు.ఈ వివాహ వేడుకల్లో పాల్గొన్న ఆయన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు జుక్కల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీకోటి జయ ప్రదీప్,మాజీ ఉపసర్పంచ్ బొజ్జ అంజయ్య,మామిళ్ళ సాయిలు, సత్తయ్య,సుదర్శన్, పడమటి విట్టల్ఏముల అంజయ్య రాజశేఖర్,లతోపాటు తదితరులు పాల్గొన్నారు.



### రైతులు విద్యుత్ ప్రమాదాల పట్ల జాగ్రత్త వహించాలి

**సూర్య- బిక్కనూర్**



రైతులు తమ వ్యవసాయ పొలాల వద్ద విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు వహించాలని, విద్యుత్ శాఖ ఏడిఈ సుదర్శన్ రెడ్డి వివరించారు. గురువారం మండలంలోని జంగంపల్లి గ్రామ శివారులో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలంబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ ప్రమాదాల నివారణకు రైతులకు అవగాహన కల్పించారు. లూజ్ వైర్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యుత్ పొదుపు చర్యలు చేప ట్టాలని, వ్యవసాయ పొలాల వద్ద కెపాసిటర్లు బిగించుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ బాలాజీ,విద్యుత్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు

### లీగల్ సర్వీస్ అథారిటీ నిర్వహణ కరపత్రాల ఆవిష్కరణ.

**సూర్య- బాన్సువాడరూరల్**



మండల లీగల్ సర్వీస్ అథారిటీ నిర్వహణ కరపత్రాలను గురువారం బాన్సువాడ టౌన్ సీఐ అశోక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. కుటుంబ తగాదాలు, సీనియర్ సిటిజన్, గ్రామాల్లో జరిగే ఇతర తగదాలను మండల లీగల్ సర్వీస్ అథారిటీ ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని, అనవసరంగా పోలీస్ స్టేషన్, కోర్టులు చుట్టూ తిరిగి సమయాన్ని, డబ్బును వృధా చేసుకోవద్దని సూచించారు. త్వరగా ఉచితంగా న్యాయం పొందవచ్చని పేర్కొన్నారు. కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ ద్వారా ఉచిత సేవల%శీ%దిస్తున్న వాలంటీర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో కమ్మునిటీ మీడియేషన్ వాలంటీర్ లు అయ్యల సంతోష్, రామకృష్ణ రెడ్డి, అహ్మద్ హుస్సేన్ పాల్గొన్నారు.

### ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య మాక్లూర్**

మండలంలోని దాస్ నగర్ తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను మొదటి సంవత్సరానికి అడ్మిషన్స్ ప్రక్రియ ప్రారంభమైందని కళాశాల ప్రిన్సిపాల్ లావణ్య తెలిపారు. 23-06-2025 వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు .ఇంటర్మీడియట్ పాస్ అయిన మహిళా విద్యార్థులు ఈ క్రింది కోర్సులకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.బి.ఎస్సీ ఎంపీసీ,ఎంపీసీఎస్,ఎమ్మెస్సీఎస్, బీజెడ్సి,ఎంజెడ్సి,బి.కాం సీఏ,జనరల్,బిఏ హెచ్ఈపి కోర్సులకు దరఖాస్తు స్వీకరించడం జరుగుతుందన్నారు.పూర్తి

### వివాహ వేడుకలో పాల్గొన్న సొసైటీ వైస్ చైర్మన్ మత్త మాల ప్రశాంత్ గౌడ్

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో నీ ఏడవ వార్డుకు చెందిన లక్ష్మి కుమార్తె వివాహానికి గురు వారం ఎల్లారెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ మత్త మాల ప్రశాంత్ గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు ఆయన వెంట గాదె తిరుపతి,ప్రశాంత్,సతీష్, భూమయ్య, అనిల్ నాయక్,తో పాటు తదితరులు పాల్గొన్నారు..



### అంతర్రాష్ట్ర సరిహద్దులో గల పోతంగల్ చెక్ పోస్ట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన పోలీసు కమిషనర్

**సూర్య నిజామాబాద్ ప్రతినిధి**

బోధన్ సబ్ డివిజన్ పరిధిలోని కోటగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ ను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య గురువారం సాయంత్రం ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా చెక్ పోస్ట్ వద్ద గల సిబ్బంది నిర్వహిస్తున్న విధుల గురించి క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. అక్కడ గల రికార్డు లను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బంది నిక్కచ్చిగా విధులు నిర్వహించాలని మరియు ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలని అక్రమంగా పశువుల ను తరలించడం జరగకూడదని , ప్రతీ వాహనానికి గల కాగితాలు తనిఖీ నిర్వహించాలని తెలియజేశారు అనంతరం వాహనాలను తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా బోధన్ ఎ.సి.పి శ్రీనివాస్, రుద్రూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ , కోటగిరి పిఎస్ ఎస్ఐ సునీల్, చెక్ పోస్ట్ సిబ్బంది గలరు.

### క్రిందికి వేలాడుతూ ప్రమాదకరంగా విద్యుత్తు వైర్లు.

**- పట్టించుకోని విద్యుత్ అధికారులు.**

**సూర్య, నాగిరెడ్డిపేట్,02**

నాగిరెడ్డి పేట్ మండలంలోని చీనూర్ గ్రామ శివారులోని పంట పొలాల వద్ద విద్యుత్తు తీగలు క్రిందికి వ్రేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నా విద్యుత్ శాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. చీనూర్ గ్రామ శివారులోని ఎస్ ఎస్ 2 ట్రాన్స్ ఫార్మర్ వద్ద గల విద్యుత్ వైర్లు చేతికి అందే విధంగా క్రిందికి వ్రేలాడుతూ ప్రమాదకరంగా ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలే ఈ విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్ వద్ద మేత కోసం వెళ్లిన ఆవు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందిందని రైతు నారాయణ తెలిపారు. ఆవు మృతి చెందడంతో విద్యుత్ అధికారులు ఈ ట్రాన్స్ ఫార్మర్ కు విద్యుత్ సరఫరాను నిలిపేసినట్టు ఆయన తెలిపారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున, రైతులు నారు మళ్లు వేసుకునే పనుల్లో నిమగ్నమై ఉన్నందున క్రిందికి వ్రేలాడుతున్న విద్యుత్తు తీగలను విద్యుత్ అధికారులు సరి చేయకుండా ఈ ట్రాన్స్ ఫార్మర్ కు విద్యుత్తు సరఫరాను చేస్తే ప్రమాదం సంభవించే అవకాశాం ఉందని రైతులు తెలిపారు. విద్యుత్ అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకొని క్రిందికి వ్రేలాడుతు ప్రమాదకరంగా ఉన్న విద్యుత్తు తీగలను సరిచేయాలని రైతులు కోరుతున్నారు.



# రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## - పిట్లం ఏఎంసి చైర్మన్ మనోజ్ కుమార్

**సూర్య నిజాంసాగర్**

రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం ప్రారంభించిన భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బంజపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన భూభారతి రెవెన్యూ సదస్సులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో రైతులు ఎదుర్కొంటున్న



భూ సమస్యలను గ్రామాల్లోనే పరిష్కరించాలనె మంచి ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ప్రారంభించింది అన్నారు. ఈ సదస్సులో గ్రామాల్లోని రైతులు తమ భూములకు సంబంధించిన ఎలాంటి సమస్యలు ఉన్న దరఖాస్తులు చేసుకుంటే సమస్యలు పరిష్కారం అవుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్, తహసిల్దార్ బిక్షపతి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సాయిలు రెవెన్యూ సిబ్బంది, గ్రామపంచాయతీ కార్యదర్శి భీమ్ రావు, అనీస్ గాండ రమేష్, రాము రాథోడ్, జమీల్, రాములు లతోపాటు రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు .

## మూఢ నమ్మకాలు,ప్రభుత్వ పథకాలపై కళాజాత

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రంలోని ప్రయాణ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్,డిపిఆర్ఓల ఆదేశాల మేరకు గురువారం కళాజాత ప్రదర్శన నిర్వహించినట్లు సాంస్కృతిక సారథి ఆకుల మహేందర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు,మూఢ నమ్మకాలు,రోడ్డు భద్రత,పరిసరాలు పరిశుభ్రత, పర్యావరణం,చెట్ల యొక్క ప్రాధాన్యత పై ప్రజలకు వివరించి అవగాహన కల్పించామన్నారు. తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో కళాకారులు ఆట పాటలతో ప్రదర్శన చేశామన్నారు.ఈ కార్యక్రమంలో కళాకారులు రమేష్ రావు,విట్టల్ రెడ్డి,నాగరాజు,రాము, లక్ష్మీనారాయణ, పోశెట్టి,కాశీరాం, దివ్యశ్రీ,సవిత, లత,శిల్ప,ప్రశాంత్,నరేష్,లు పాల్గొన్నారు.

## తాసిల్దార్ను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు.

**సూర్య - బాన్సువాడ.**



బాన్సువాడ నియోజకవర్గం నస్రుల్లాబాద్ మండలతాసిల్దార్ సువర్ణను బి ఆర్ ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆమెను గురువారం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువా పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కూనంటి రాము, నర్సింలు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## యువతి అదృశ్య కేసు నమోదు

**సూర్య రెంజల్ :**

యువతి అదృశ్యమైన కేసు నమోదు చేసినట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు వివరాల్లోకి వెళితే ఎడపల్లి మండలం అంబం గ్రామానికి చెందిన 19 సంవత్సరాల యువతి రెంజల్ మండల కేంద్రానికి చెందిన తాతయ్య గారి ఇంటికి వారం రోజుల క్రిందట వచ్చి ఉండగా, తిరిగి గురువారం 5 తేదీన ఉదయం తెల్లవారుజామున ఐదు గంటల నుండి కనిపించడం లేదంటూ, ఇంట్లో ఎవరికి కూడా చెప్పకుండా వెళ్లిపోయిందని తాతయ్య రాములు రెంజల్ కు చెందిన వ్యక్తి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలోని కొండపూర్ ఉన్నత పాఠశాలలో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ వి. విక్టర్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. వాతావరణంలో మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో పర్యావరణాన్ని కాపాడుకోవడం అవసరమని, అందరూ కలిసికట్టుగా మొక్కలు నాటి, వాటిని పరిరక్షిం చాలని అన్నారు. ఇక ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించుకోవాలని, జ్యూట్ బ్యాగులు, పునర్వినియోగ వస్తువులను ప్రోత్సహించాలని అన్నారు. కాలు ష్యం నియంత్రించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారి వి. రమేష్ మాట్లాడుతూ, ప్రకృతి మన జీవితానికి ఆదారం, అది లేకపోతే మన మనుగడే లేదు అని తెలిపారు. చెట్లు నాటడం ద్వారా భవిష్యత్తు తరాలకు మంచినిర్వహణ చేయవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ జానకి అటవీ సిబ్బంది. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ పట్ల తమ ఆచరణాత్మక భాగస్వామ్యాన్ని చాటారు..



## హౌసింగ్ అధికారులతో సమావేశం నిర్వహించిన మున్సిపల్ కమిషనర్ మహేష్

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి ,మున్సిపల్ కమిషనర్ మహేష్ ఆధ్వర్యంలో గురు వారం హౌసింగ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుభాష్ తో మున్సిపల్ కార్యాలయంలోసమావేశం నిర్వహించారు, ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మహేష్ మాట్లాడారు ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన మార్కౌట్స్ , ఫొటోస్ ఎలా అప్లోడ్ చేయాలి అని వారికి తగిన సలహాలు సూచనలు చేశారు జరిగింది ఆఫీస్ కార్యాలయంలో డ్డెమో నిర్వహించారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏ. మహేష్ కుమార్ ,హౌసింగ్ డి ఈ సుభాష్ , అసిస్టెంట్ ఇంజనీర్స్, వార్డు,అది కారులు,కాశిరాం,అంజన్న,సుజాత,తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలి..

### - పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

### - ఎంపీడీవో ప్రభాకర్ చారి

**సూర్య, నాగిరెడ్డి పేట్**



పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని స్థానిక ఎంపీడీవో ప్రభాకర్ చారి అన్నారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని గురువారం మండలంలోని ధర్మరెడ్డి గ్రామాల్లో ఎంపీడీవో ప్రభాకర్ చారి మొక్కలు నాటి నీళ్లు పోశారు.అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ.. మానవ సమాజంలో మొక్కలు అత్యంత కీలకమైనవని ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి వాటి పరిరక్షణ బాధ్యత తీసుకోవాలన్నారు. మొక్కను పెంచితే పెరిగి పెద్దవై మనకు ఆక్సిజన్ ఇస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడుకునేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో,గ్రామ కార్యదర్శి రమేష్,ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య- బిక్కనూర్**



రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ తాహసిల్దార్ రోజా వివరించారు. గురువారం మండలంలోని కంచర్ల లో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూ సమస్యలు పరిష్కారం కోసం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందని, రైతులు తమ సమస్యలను రెవెన్యూ సదస్సులలో లిఖితపూర్వకంగా అందించాలన్నారు. రైతులకు త్వరలో భూదాన్ కార్డులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది, గ్రామపంచాయతీ కార్యదర్శి తో పాటు గ్రామ రైతులు పాల్గొన్నారు

## తాసిల్దార్ కు వినతిపత్రం అందజేత

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల కేంద్రంలోని హిందూ ఐక్యవేదిక ప్రతినిధులు గురువారం తాసిల్దార్ కు రాబోయే పండుగ సందర్భంగా మండల కేంద్రం పరిసర ప్రాంతాల్లో గోమాంసం అక్రమ రవాణా, గోరక్షణకు భంగం కలిగించే చర్యలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా మాంసం తరలింపుని నిరోధించాలని, హిందూ మత భావనలు దెబ్బతినకుండా చూడాలని అధికారులను కోరారు. సమాజంలో శాంతి సామరస్యాలు నిలిపేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని హిందూ ఐక్యవేదిక సభ్యులు అన్నారు.

## ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

### - మండల వైద్యాధికారి హేమీమాలి

**సూర్య- బిక్కనూర్**



పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని మండల వైద్యాధికారి హేమిమా సూచించారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించి ఆస్పత్రి పరిసరాలను శు భ్రం చేశారు. అనంతరం ఆస్పత్రి ఆవరణలో పెద్ద ఎత్తున మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, ఆరోగ్య సూపర్వైజర్లు సువర్ణ, రాజమణి, ఎం.ఎల్.హెచ్.పిలు డాక్టర్ అమిత, ప్రశాంత్, ఫార్మసిస్ట్ స్వామి, ల్యాబ్ టెక్నీషియన్ వనశ్రీ, హెల్త్ అసిస్టెంట్ సతీష్, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## పాడే మోసిన జుక్కల్ మాజీ ఎమ్మెల్యే షిండే.

**సూర్య- బాన్సువాడ**



జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బన్సీ పటేల్ తండ్రి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతోఉన్నారు. గురువారం ఆయన దివంగతులయ్యారు. విషయం తెలుసుకున్న జుక్కల్ మాజీ శాసన సభ్యులు హన్మంత్ షిండే ఆయన భౌతిక దేహానికి నివాళులర్పించారు. అంత్యక్రియల్లోపాల్గొని సిండే ఆయన పాడే మోసారు.వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.బన్సి పటేల్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ధైర్యంగా ఉండాలన్నారు. జుక్కల్ నియోజకవర్గ అన్నీ మండలాల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులతో వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## విజయవంతంగా సాగుతున్న రెవెన్యూ సదస్సులు.

### - ఇప్పటివరకు భూ సమస్యలపై 359 దరఖాస్తుల స్వీకరణ.

**సూర్య ,నాగిరెడ్డిపేట్**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి చట్టం ద్వారా భూముల సమస్యలను పరిష్కరించేందుకు నాగిరెడ్డిపేట్ మండలంలోని గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులు విజయవంతంగా కొనసాగుతున్నాయని స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ రావు తెలిపారు. మూడో రోజు గురువారం మండలంలోని బొల్లారం, మాసన్ పల్లి గ్రామాలలో రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ధరణి ద్వారా పరిష్కారం కానీ భూ సమస్యలు, భూ భారతి చట్టం ద్వారా పరిష్కారం కానున్నాయని ఆయన తెలిపారు. ముడో రోజు రెండు గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో వివిధ భూ సమస్యల పైన 139 దరఖాస్తులు వచ్చినట్టు తహసిల్దార్ తెలిపారు. బొల్లారం గ్రామంలో 130 , మాసన్ పల్లి గ్రామంలో 9 దరఖాస్తులు వచ్చినట్టు ఆయన తెలిపారు. ఇప్పటివరకు మండలంలో ఆరు గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యల పైన రైతుల నుంచి 359 దరఖాస్తులు వచ్చినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ రాజేశ్వర్ , ఆర్ ఐ, మహ్మద్, రెవెన్యూ సిబ్బందిపాల్గొన్నారు.

